ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

మిర్యాలగూడ : ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీఓ బి చెన్నయ్యలు అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన ఓటర్లకు ఐడీకార్డులను అందజేసి సీ సీనియర్ ఓటర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంఈఓ బాలాజీనాయక్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ఓటరు దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఆర్డీఓ



దేవరకొండ : ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. గురువారం కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ గౌడ్, తహసీల్దార్ హరిబాబు, డీటీఈ ప్రతాప్‌నాయక్, ఎంఈఓ బాలాజీనాయక్, అధ్యాపకులు రామిరెడ్డి, బి.వెంకటరమణ, నరేందర్‌రెడ్డి, సునంద ఉన్నారు.

హనుమాన్‌పేటలో..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హనుమాన్‌పేటలో దేశ ప్రధాని నరేంద్రమోదీ నమో నవమత దాత సమ్మేళనం విలువ మేరకు హనుమాన్‌పేటలో స్థానిక కౌన్సిలర్ చిలుకూరి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నేమని సుజాత, తిరుమలేశ్వరి, తమ్మడబోయిన నాగమణి, గోగినేని రజిత, రమాదేవి, అలివేలు, సాయికుమార్‌రెడ్డి, పుష్పారెడ్డి పాల్గొన్నారు.

యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి

దేశ భవిష్యత్ కోసం యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల భరత్ అన్నారు. గురువారం స్థానిక కెవిఏఎస్ జూనియర్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ నూతన ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించిన నమో నవ మత దాత సమ్మేళన కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటుతో మంచి నాయకుడిని ఎన్నుకోవాలి

అడవిదేవులపల్లి : ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఓటు హక్కు గొప్పతనాన్ని వివరిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఓటర్లను చైతన్య పరుస్తూ ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎండీ.అబ్బాస్‌అలీ, సిబ్బంది వాసుదేవరెడ్డి, రాంబాబు, చింతల శ్రీనివాస్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

హాలియా : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం హాలియా పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయశ్రీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వంటిపాక యాదయ్య, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్ రాజు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురారం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సైదులు, రూప్సింగ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞను తహసీల్దార్ ఎస్.సరోజ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ ఆశ్వీరా రమేష్, ఆర్ఐలు దండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది రాజశేఖర్, శ్రీ, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాస్, వాసు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో అధికారులు, ఓటర్లు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరి మాట్లాడుతూ ఓటును నోటుకు అమ్ముకోకుండా ఓటుతో సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాజా అక్బర్‌అలీ, ఎంపీఓ పద్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ప్రజాస్వామ్యంలో సామాన్యునికి ఓటే ఆయుధమని బీసీగురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రజినీకాంత్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటు విలువను తెలియజేశారు.అనంతరం విద్యాలయంలో మాక్ పోలింగ్ నిర్వహించారు.

నిడమనూరు : ఓటర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. వయోజనులు అందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న అందరూ దానిని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈసందర్భంగా విద్యార్థులు, అధికారులు అందరూ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ గోపాల్‌రావు, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, సందీప్, వంశీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని డిండి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, కమిషనర్ వెంకటయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ఓటీ, ఎస్ఐ సతీష్, ఎంఈఓ మాత్రునాయక్, ఆర్ఐ వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిండి : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే జాయింట్ రహదారిపై అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య, ఎంపీడీఓ డ్యానియల్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ.శ్యామ్‌నాయక్, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తా వద్ద ఓటరు ప్రతిజ్ఞ జరిపారు. హెచ్ఎం దేవపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ 2011 సంవత్సరం నుంచి ఓటరు దినోత్సవంగా జరుపుకుంటున్నామని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరబాబు, ఉపాధ్యాయులు లోక్యానాయక్, యాదగిరిరెడ్డి, చంద్రయ్య, ఎబినైజర్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గురువారం మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శంషోద్దీన్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదయ్య, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


హాలియా : ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ జయశ్రీ, ఉపాధ్యాయులు


నిడమనూరులో..


మిర్యాలగూడ టౌన్ : కేవీఎన్ కళాశాలలో..



డిండి : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

క్లుప్తంగా

నేడు త్రిపురారంలో నిత్య జాతీయ గీతాలాపన ప్రారంభం

త్రిపురారం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రిపురారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జనగణమన ఉత్సవ సమితి త్రిపురారం మండల కమిటీ సభ్యులు కలకం మల్లికార్జున్, జానకిరామ్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. జాతీయ గీతాలాపన ప్రారంభోత్సవానికి జనగణమన ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విజయ్‌కుమార్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలి

మిర్యాలగూడ : రవాణా రంగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లు గౌతంరెడ్డి అన్నారు. గురువారం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగ కార్మికులు జోసఫ్, సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, శేఖర్‌రెడ్డి, ఎస్‌కె.బాబా, సైదులు, యూసుఫ్, మధు, సుందర్, నీలకంఠం, అంజయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి

చింతపల్లి : గ్రామాల్లోని రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ శంషోద్దీన్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ రేషన్ డీలర్ ప్రతి నెల రేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారుల ఈ కేవైసీని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఆజాద్, ఆర్ఐ యాదయ్య, రేషన్ డీలర్లు నాగయ్య, పంబలి వెంకటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి

మిర్యాలగూడ : రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రాజు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని మినా మహేశా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాసక పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు.

మహానంది జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతి–2024 ఉత్సవాల్లో భాగంగా రక్తదాన సేవా కార్యక్రమాలను చేపట్టిన మిర్యాలగూడ మండలం జప్తీ వీరప్పగూడెం గ్రామానికి చెందిన విశ్వకర్మ యువకుడు నాగులపల్లి ఉదయ్ మహానంది జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికయ్యాడు. యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ్య సేవా ఫౌండేషన్ వారు తెలుగు వెలుగు మహానంది పురస్కారానికి ఉదయ్‌ను ఎంపిక చేస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పురస్కారాన్ని ఫిబ్రవరి 4న హన్మకొండలోని టీఎన్‌జీఓ భవనంలో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా మహబూబ్ సుభాని ఉర్సు


కుర్రంపల్లి దర్గా వద్ద పూజలు చేస్తున్న భక్తులు

చింతపల్లి : మండల కేంద్రంలోని కుర్రంపల్లి గ్రామంలోని గుట్టపై కొలువుదీరిన మహబూబ్ సుభాని ఉర్సులో భాగంగా గురువారం తెల్లవారుజామున ఒంటెపై నిర్వహించిన గంధం ఊరేగింపు గ్రామ పురవీధుల్లో కన్నుల పండువగా సాగింది. విద్యుత్ దీపాలు, బ్యాండు బాజాలతో ఒంటెపై గంధాన్ని ఊరేగిస్తూ గుట్టపై కొలువుదీరిన మహబూబ్ సుభాని దర్గా వద్ద హిందూ ముస్లింలు ఐక్యతగా గంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ఉర్సుకు తెలంగాణ నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు, అధికారులు, ప్రముఖులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అడవిదేవులపల్లి : మండల కేంద్రానికి చెందిన ఏకుల ఉపేందర్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల చిన్నరామయ్య గురువారం ఉపేందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

సర్పంచ్‌ల పదవీకాలాన్ని పొడిగించాలి

నిడమనూరు : సర్పంచ్‌ల పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించాలని సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో నష్టపోయిన సర్పంచ్‌లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే వరకు ఉన్న వారినే పదవిలో కొనసాగించాలని కోరారు. రెండేళ్ల పాటు కరోనా రావడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌కుమార్, పల్లి రమేష్, వంకా బుర్రన్న, ఊర రవి, నాయకులు అంకతి వెంకటరమణ, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కేవైసీని త్వరగా పూర్తి చేయాలి

డిండి : రేషన్ దుకాణాల్లో ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ ఎస్.తిరుపతయ్య డీలర్లకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి నెల 23వ తేదీలోగా లబ్ధిదారులందరికీ రేషన్ సరుకులను పంపిణీ చేయాలన్నారు. రేషన్ షాపులు బినామీల పేరు మీద నడిపితే కేసు నమోదు చేస్తామని, రేషన్ డీలర్, కుటుంబ సభ్యులు మాత్రమే షాపు నిర్వహణ చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ భైరం దయానంద్ అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలన్నారు. లేబర్‌కోడ్ చట్టాలను నిరసిస్తూ వచ్చే నెల 16న నిర్వహించే సమ్మెలో కార్మికులు పాల్గొని ప్రజా ప్రదర్శన చేయాలన్నారు.

ఏరియా ఆస్పత్రిలో వసతులపై దృష్టి సారించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరద్‌కు తెలంగాణ యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆస్పత్రిలో మరుగు దొడ్లు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయని, రోగులకు వీల్ చైర్లు లేవని దీంతో రోగులను ఎత్తుకుని తీసుకెళ్తున్నారన్నారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త చేగొండి మురళియాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : తాను అధికారంలో ఉన్నా, లేకున్నా పద్మశాలీలకు అండగా ఉంటానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని అద్దంకి- నార్కట్ పల్లి బైపాస్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ కల్యాణ మండపం హాల్‌లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పద్మశాలీ సంఘం కార్యవర్గాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ పున్న రాములు, నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపోలు వెంకటేశ్వర్లు, చిలువేరు భిక్షం, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, మీడియా ఇన్‌చార్జ్ రావిరాల శ్రీనివాస్, కోశాధికారి గుర్రం శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఉద్యమ రథసారధి, రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, జిల్లా అధ్యక్షులు సిరిపోలు వెంకటపతి, పద్మశాలీ సంఘం కన్వీనర్ మద్దికుంట నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరివల్లే ఆటో డ్రైవర్ ఆత్మహత్య

రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలనే ఆటో డ్రైవర్లకు ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆరోపించారు. గురువారం ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ ఉపేందర్, వాహనం దీకొని మృతిచెందిన మహేష్ మృతదేహాలను స్థానిక ఏరియా ఆస్పత్రిలో సందర్శించారు. అనంతరం ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు గల కారణాలను ఆడిగి తెలుసుకుని మాట్లాడారు. ఆయన వెంట అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఉట్లపల్లి జనార్దన్, ఉబ్బపల్లి మధుసూదన్‌రావు, నర్సింహ, శ్రీనివాస్, వీరేనాయక్, ఆటో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాజర్‌అలీ మిర్జా, మహమూద్, పర్వేజ్, తదితరులున్నారు.

కొడుకుపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ : తన కుమారుడు ఇంట్లోకి రానీయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తన కుమారుడిపై అధికారులు చర్యలు తీసుకొని తమకు జీవించే హక్కు కల్పించాలని మండలంలోని లావూడితండాకు చెందిన లావూడి లచ్చిరాం దంపతులు కోరుతున్నారు. ఈ మేరకు గురువారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ రాధకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. లావూడితండాలోని తమ ఇంట్లో 30ఏళ్లుగా ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. అయితే ఈనెల 20న తమ పెద్ద కుమారుడు లావూడి రవి ఉంటున్న ఇల్లు కూలగొట్టగా అడ్డంగా వెళ్లిన తమపై, మరో కుమారుడు కుర్రపై దాడికి పాల్పడ్డాడన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చర్యలు తీసుకోవాలని కోరారు.


ఆర్డీఓ కార్యాలయ డీఏఓ రాధకు వినతిపత్రం అందజేస్తున్న తల్లిదండ్రులు

వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


కుక్కలకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : పెంపుడు కుక్కల యజమానులు తప్పని సరిగా యాంటీ రేబీస్ టీకాలను తప్పని సరిగా వేయించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పశు వైద్యశాలలో జంతు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత యాంటీ రేబీస్(పిచ్చికుక్కల) వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు నోటు బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ జెడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. జే. వెంకటరెడ్డి, అలగడప, తుంగపాడు పశు వైద్యాధికారులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ అనుదీప్, డాక్టర్ సందీప్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, పీఏఎల్‌ఎల్ జానిపాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పీఏ శ్రీకాంత్, నాగరాజు, సుజాన్, సైదమ్మ, డీఎస్ నారాయణ, శ్యాం, మహబూబ్, శ్రీను పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి


క్రీడలను ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

మిర్యాలగూడ టౌన్ : క్రీడలు స్నేహభావాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమ బాల అన్నారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు ఉద్యోగ సిబ్బందికి ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాస్, వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎంవీ పవన్‌కుమార్, జాయింట్ సెక్రటరీ మోదాల మల్లేష్, ట్రెజరర్ రామేశ్వర్‌రెడ్డి, గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, న్యాయవాది కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

గిరిజన ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను బుధవారం రాత్రి సచివాలయంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ(సీతక్క)లు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు తిరుపతినాయక్, నాగేశ్వర్‌రావు నాయక్, నాగినిర్మలానాయక్, ప్రేమ్‌కుమార్, సైదానాయక్, నగరా రవినాయక్ తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

వేములపల్లి : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఏటీ బీనగర్‌లో నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలతో బయలుదేరి వెళ్తున్న బస్సుకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎలియాస్, సక్కని సత్యం, నాయకులు పెద్దవెంకన్న, వంటి, గిరి, కరుణాకర్, జానకిరాములు, జానిరెడ్డి, నాగేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ మెస్‌చార్జీలు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తాళ్ల నాగరాజు

కొండమల్లేపల్లి : పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వసతి గృహాల హెడ్‌క్వార్టర్లు సైతం అద్దెలు చెల్లించి తిని గృహాలు నడుపుతున్నారని పేర్కొన్నారు. మెస్ చార్జీలు, పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని కోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేశ్, జిల్లా కార్యదర్శి శంకర్, లక్ష్మణ్, వెంకటేష్, సైదానాయక్, కళ్యాణ్, రమేష్, రవీందర్, జగదీశ్ పాల్గొన్నారు.

రెండు వందల పనిదినాలు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంతయ్య

దేవరకొండ : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలకు రెండు వందల రోజుల పనిదినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టను, పని ప్రదేశాలలో ఫొటో స్కానింగ్ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేయాలన్నారు. మొగిల వెంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, నర్సింహ, ఉమేష్, పులయ్య, శ్రీరాములు, వెంకటయ్య, శంకర్, పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్ : బాల్య వివాహాలను నిర్మూలించాలని అనుముల సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నందికొండ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల బాలికలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ పాఠశాల హెచ్ఎం శేషు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడారు. ఆడపిల్లలు బాల కార్మికులుగా ఇళ్లలో పనిచేయడం, అక్రమ రవాణా, లైంగికవేధింపులు, అత్యాచారాలు, వివక్ష చూయించడంలాంటివి జరగకుండా చూడాలన్నారు. తల్లిదండ్రులు ప్రతీ అమ్మాయిని చదివించాలని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, పర్వీన్ సుల్తానా, పుష్పలత, సైదమ్మ, ఆదిలక్ష్మి, సరిత, నిర్మల, దేవిక, కుంతల, వరలక్ష్మి, పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


శ్రీరాములు


సంజీవకుమార్

కొండమల్లేపల్లి : టీఎస్‌యూటీఎఫ్ కొండమల్లేపల్లి మండల నూతన కమిటీని గురువారం జిల్లా అధ్యక్షుడు ఎం.డి.సైదులు సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గోనమ్మక శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంజీవకుమార్, ఉపాధ్యక్షులుగా మాదాసు విజయ, ప్రిన్సిల్లా, కోశాధికారిగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దేవపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.